






నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 28 - మే - 2025 : పేజీలు 8


## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**: సీఎం రేవంత్ రెడ్డి**



వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్,మంత్రులు

- ధాన్యం కొనుగోలు, వానాకాలం సన్నాహ కాలపై అధికారులను ఆదేశించిన సీఎం
- భూభారతి చట్టంపై గ్రామగ్రామానికి అవగాహన కల్పించాలి


**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 27):** రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముందుగా వచ్చిన రుతుపవనాల నేపథ్యంలో, వానాకాలం సాగు, ధాన్యం కొనుగోలు, భూభారతి చట్ట అమలుపై మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్లతో మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ**
**– వేగవంతమైన చెల్లింపులు**

ఈ సీజన్‌లో ఇప్పటివరకు 64.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇది రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద ఆంకెడని సీఎం తెలిపారు. ఇప్పటికే 90 శాతం సేకరణ పూర్తైందని, కొనుగోలు అయిన ధాన్యానికి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ. 12,184 కోట్లు జమ చేశామని వివరించారు.

**వానాకాలం పంటలపై ముందస్తు సన్నాహాలు**

ఈసారి రుతుపవనాలు సాధారణం కన్నా 15 రోజుల ముందే వచ్చాయని, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా మిగతా 3లో




సీఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో.. కలెక్టర్ గౌతంతో పాటు మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

తెలంగాణ పల్లెటూరు బ్యాక్ డ్రాప్‌లో

## కలివి వనం

- కలివి వనం నిర్మాతగా చేవెళ్ల వాస్తవ్యులు మల్లికార్జున్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి
- కేటీఆర్ చేతుల మీదుగా కలివివనం చిత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కేటీఆర్

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 27) :** తెలంగాణ పల్లెటూర్ బ్యాక్ డ్రాప్‌లో చేవెళ్ల వాస్తవ్యులు మల్లిఖార్జున్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు ఏఆర్ ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజ్‌నరేంద్ర రచన దర్శకత్వంలో నిర్మించిన కలివి వనం చిత్ర పోస్టర్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీశాఖ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు(కేటీఆర్) చేతుల మీదుగా అవిష్కరించారు. కలివి వనం చిత్ర సారంశం వనములను రక్షించుకునే నేపథ్యంలో తెలంగాణలోని జగిత్యాల మిగతా 2లో




## వచ్చేస్తుంది జూన్

- పేదా మధ్య తరగతి కుటుంబాల్లో గుబులు
- తెరుచుకోనున్న పారశాలలు
- పొలంబాట పట్టనున్న రైతులు
- రెండువైపులా ఖర్చులు
- సగటు జీవి పై అదనపు భారం



2 లో




## జాతీయ వాదం మన గుండె నినాదం

- చేవేళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- కందుకూరులో నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ

**కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 27):** జాతీయవాదం మనగుండె నినాదం అని చేవేళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. పహల్గామ్‌లో మిగతా 2లో

సేవా దృక్పథంతో రోగులకు

## వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 27 ): సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిగతా 3లో



నూతన ఆసుపత్రిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి...



**శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (మే 27)**: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నియోజకవర్గం అధ్యక్షులు సిహెచ్ రాజు, ప్రధాన కార్యదర్శి జయ చందర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలంలోని డ్రీమ్ వ్యాలి రిసార్ట్స్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు నేతృత్వంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు మండలాల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. అదేవిధంగా నూతన కమిటీల ద్వారా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫేడరేషన్ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు చంద్రశేఖర్ దిశా శంకర్‌పల్లి, ఉపాధ్యక్షులు అసన్నగారి మహేష్ ఆదాబ్ హైదరాబాద్, మన్మరి మురళి క్యూ న్యూస్, జూకంటి నరేందర్ విజయక్రాంతి, కోశాధికారి ఏర్పుల ఆనంద్ దిశా, సహాయ కార్యదర్శిగా కర్రోళ్ల శ్రీధర్ గుప్తా వార్త, పాలాని జగదీష్ ఆదాబాద్ హైదరాబాద్, ప్రచార కార్యదర్శి శివగళ్ల శేఖర్ నవభూమి, జిల్లా సభ్యులు రఘునందన్‌గౌడ్ మాశెట్టి రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూర్య ప్రతనిధి గణేష్, దిశా ఇంచార్జి సురేష్, ఆంధ్రజ్యోతి జిల్లా ఇంచార్జి శ్రీనివాస చారి, కౌన్సిల్ సభ్యులు దేవేందర్ శంషాబాద్ నవ తెలంగాణ, నరసింహరెడ్డి, రాజేంద్రనగర్ ఇంచార్జి బుచ్చయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయవాదం మనగుండె నినాదం

▸ చేవేళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ▸ కందుకూరులో నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 27): జాతీయవాదం మనగుండె నినాదం అని చేవేళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకుల హత్యకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన పరేషన్ సింధూర్ విజయాన్ని స్మరించుకుంటూ మంగళవారం కందుకూరు మండలంలో కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ, రాష్ట్ర నాయకులు పాపయ్య గౌడ్, జంగయ్య యాదవ్, శ్రీరాములు యాదవ్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ...దేశాన్ని బయట లోపల శత్రువుల నుండి కాపాడడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి విశేషమైన కృషి చేస్తున్నారన్నారు.మన సైనికుడు దేశం నా గుండెలో ఉన్నదని వారు త్యాగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. పహల్గామ్‌లో పర్యటకులను వారి భార్యల ఎదుట భర్తలను చంపి వారి సింధూరాన్ని తుడిపి వేశారని దానికి ప్రధాని నా రక్తం మరుగుతుందని దానికి జవాబుగా ఆలోచించి వారి దేశంలోని ఉగ్రమూకలు, సైనిక స్థావరాలలై కేవలం 20 నిమిషాలలో మట్టుబెట్టారని అన్నారు. దేశంలో అందరం ఒకటే అని విధంగా అన్ని పార్టీల నాయకులు సుప్రియా సూలే, కనిమొలని, శశీథరూర్, మనీష్ తివారి, అసదుద్దీన్ ఓవైసీ మన దేశం, మన ప్రధాని సాధించిన విజయంపై ప్రపంచంలోని పలు దేశాలలో పర్యటించి పాకిస్తాన్ చేసిన మోసాన్ని ఎండగట్టి దేశభక్తిని చాటుకున్నారు. సైనిక పోరులో యశిక త్యాగి ప్రాణలను సైతం లెక్క చేయకుండా యుద్దంలో పాల్గొన్నది, సైనికులులో మతం కాదు దేశం ముఖ్యమని నినదిస్తారని అన్నారు. విశ్వగురువుగా దేశం పయనిస్తుందని, ప్రపంచంలో అభివృద్ధిలో యుద్ధాలు వస్తే దేశం దిగజారుతుందని, కానీ మన దేశం జ పాన్ దాటు అభివృద్ధిలో పయనిస్తుందని, ఇదంతా ప్రధానమంత్రి గొప్పతనమన్నారు. పాకిస్తాన్ ఆర్థికంగా కొట్టుమిట్టాడుతంటే, భారత దేశంలో ప్రపంచంలో విక సిత్ భారత్ వైపు పయనిస్తుందన్నారు. ఆత్మ నిర్భల్‌భారత్‌లో భాగంగా నేడు మన దేశ సాంకేతికంగా తయారు అవుతున్న ఆయుధాలకు ప్రపంచంలోని దేశాలు వరుసకట్టాయని ఎంపీ అన్నారు. దేశంలో జాతీయవాదంతో ఐక్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణగౌడ్, జిట్ట రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి, ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు మల్లేష్, పద్మపాండు, ఎగ్గిడి సత్తయ్య, కొంతం జంగారెడ్డి, నర్సింహరెడ్డి, భూమిరెడ్డి, అమరేందర్ సాగర్, బాబు గౌడ్,నర్సింహ, దిలీప్ గౌడ్, భూమిరెడ్డి, యాదగిరి, చెన్నారెడ్డి, పర్వతాలు, బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి దే

– కల్వకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్

– రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి యాది లాల్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 27): పేదలలో చైతన్యం తీసుకువచ్చి రాజకీయ అవకాశాలు కల్పించి దేశంలోనే ప్రాంతీయ పార్టీలకు టిడిపి ఆదర్శంగా నిలిచిందని ఆపార్టీ కల్వకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అండేకార్ యాదిలాల్ చెప్పారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో మూడు రోజులపాటు నిర్వహించే టిడిపి మహానాడు కు మంగళవారం ఆమనగల్లు పట్టణం నుండి పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. అంతకుముందు నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు ఆమనగల్లు కు చేరుకొని పార్టీ జెండాలను చేత బూని పట్టణంలోని జాతీయ రహదారిపై టిడిపికి, పార్టీ అధినేత చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ మహానాడులో పలు రాజకీయ తీర్మానాలు చేయబడుతుందని తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం వస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ముందుగా సమకూర్చుకున్న వాహనాలలో మహానాడుకు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో



టిడిపి నాయకులు అర్థం నరసింహ, పంచాక్షరి, శ్రీనాథ్, వజ్ర లింగం, తిమ్మయ్య, సత్తయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

# వచ్చేస్తుంది జూన్

**మంచాల, మేజర్ న్యూస్ (మే 27)** : జూన్... ఈ మాసం వచ్చిందంటేనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు గుబులు. ఓ వైపు సాగు పనులు.. మరో వైపు బడులు ప్రారంభం.. ముఖ్యంగా చదువుకునే విద్యార్థులున్న ఇళ్లలో ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం ఇలా అన్ని ఖర్చులూ ఒకేసారి వస్తాయి. ఇక వానాకాలం సీజన్ కూడా ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. పంట పెట్టుబడుల కోసం వెతుకులాట మొదలవుతుంది. ఖర్చుతో ముడిపడిన ఈ నెలను నెట్టుకొచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతుంటారు.

★ ఫీజుల మోత...

మరో పక్షం రోజుల్లో బడిగంట మోగనుంది. ఇన్నాళ్లు ఆటాపాటల్లో మునిగిన విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. వచ్చే నెల 12న పాఠశాలలు తెరుచుకోనుండటంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. పిల్లలను బడుల్లో చేర్పించడం, ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, ఇతర సామాగ్రి కొనుగోలు , రవాణా చార్జీల వంటివి ఉంటాయి. వీటికే వేలాది రూపాయలు వెచ్చించాలి. మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు, కార్పోరేట్ పాఠశాలలో అడ్డూ అదుపు లేకుండా పెరిగిన ఫీజులను చూసి తల్లిదండ్రులు జడుసుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలో ఎల్‌కేజీ విద్యార్థులకు రూ. 20 వేల వరకు వసూల్ చేస్తున్నారు. కార్పోరేట్ పాఠశాలలో రూ. 60 శాతం ఫీజు మొదలే చెల్లించాల్సి ఉంటుంది.

★ షూస్, బ్యాగులు.. అన్నీ భారమే

మార్కెట్‌లో వాటర్ బాటిళ్లు, షూస్, పుస్తకాల బ్యాగులు.. ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెరగడంతో తల్లిదండ్రులకు భారంగా మారింది. తమ పిల్లలకు ఏది తక్కువ కాకూడదన్న భావనతో వస్తువుల ఖరీదు ఎంతైనా సరే కొనుగోలు చేస్తున్నారు. ఇక పుస్తకాల ధరలు చూస్తే విస్తుపోవాల్సిందే. ఎల్‌కేజీ , యూకేజీ పిల్లలకు రూ.వెయ్యికి తగ్గకుండా పుస్తకాలు, నోట్‌బుక్స్‌కు అవుతాయి. ఇవన్నీ చూసి తల్లిదండ్రులు అప్పుడే చదువుల ఖర్చు లెక్కలేసుకుంటున్నారు.

★ రైతులకు పెట్టుబడుల భారం

జూన్ నెల వచ్చిందంటే రైతులపైనా భారం ఉంటుంది. ఈ సమయంలోనే వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయి. ఇప్పటికే తొలకరి వర్షాలు కురవడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నం అయ్యారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు దున్నకాలు, కూలీలు ఇతరత్రా వాటికి ఖర్చులు ఉంటాయి. మొత్తంగా సీజన్ ప్రారంభంలో ఎకరాకు కనీసం రూ. 10 వేలైనా ఖర్చు చేయాల్సి ఉంటుంది. చేతిలో చిల్లిగవ్వ లేకుండా సాగు ప్రారంభించిన రైతులు పెట్టుబడి డబ్బుల కోసం వెతుకులాటలో ఉన్నారు. బ్యాంకులు, వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరో వైపు విత్తనాలు, ఎరువుల ధరలు ఈ ఏడాది అమాంతంగా పెరగడం రైతులకు మరింత భారంగా మారనుంది.

# పారిశుద్య కార్మికులకు సేప్టి కిట్స్ పంపిణీ

## మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ పి సరస్వతి






బాలాపూర్, మేజర్ న్యూస్ ( మే 27 ) : పారిశుద్య సిబ్బందికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ పి సరస్వతి మంగళవారం పిపిటి కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ... నమస్తే ( నేషనల్ ఆప్షన్ ఫర్ మెకానైజ్ శానిటేషన్ ఏకో సిస్టిం) కార్యక్రమంలో బాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అవగాహన్ సదస్సు వర్క్ షాప్ ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జెన్ రోబోటేక్ కేరళ సంస్థ వారీ కార్యక్రమాన్ని ఉద్దేశించి శానిటేషన్ సిబ్బంది శానిటేషన్‌కు సంబందించి మౌళిక కారణాలు రక్షణ చర్యలు సిబ్బంది సంక్షేమం గురించి వివరించారు. సిబ్బంది యొక్క ఆరోగ్య పరిరక్షణకు సేఫ్టీ కిట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సిబ్బందికి వృత్తిపరమైన అంశాలపై శిక్షణ సఫాయి వర్కర్స్‌కు సేప్టి కిట్స్, ఎక్యూమెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి నాగేశ్వర్‌రావు, ఆర్వో వేణుగోపాల్, శానిటేషన్ ఇన్స్‌పేక్టర్ వంకాయల యాదగిరి, ఈ ఈ డి మౌనిక శానిటేషన్ సేక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ హన్మంతు, సెక్షన్ అసిస్టేంట్ బాగ్యలత, శానిటేషన్ జవాన్లు కమాటీలు, కార్యాలయం సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## : సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి... ఉండాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందించాలి. నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకు అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించాలని ఆదేశించారు.

**భూభారతి చట్టంపై గ్రామ స్థాయిలో ప్రచారం అవసరం**

పేద రైతులకు భూభారతి చట్టం 'చుట్టం'వంటి ఆశయంగా మారుతుందనీ, దీని ప్రయోజనాలు ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించాలనీ, అధికారుల మద్దతుతో చట్టాన్ని అమలు చేయాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం క్షేత్రస్థాయిలో వేగవంతంగా జరగాలని, ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఉచిత ఇసుక కూపన్లు సమయానికి సరఫరా కావాలని, ఇటుక యూనిట్లు, సెంట్రింగ్ యూనిట్లకు రుణ సదుపాయాలు కల్పించాలని తెలిపారు.

**జిల్లాలపై ప్రత్యేక దృష్టి – పర్యటనలు, నివేదికలు**

29, 30 తేదీల్లో మంత్రులు తమ జిల్లాల్లో పర్యటించాలని, జూన్ 1 నాటికి పూర్తి నివేదికలు అందించాలని సీఎం స్పష్టం చేశారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ స్పందన**

ఈ సమావేశంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ పోట్రూ గౌతం పాల్గొన్నారు. జిల్లా స్థితిగతులు, ధాన్యం కొనుగోలు పురోగతి, వానాకాలం సన్నాహకాలు తదితర అంశాలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలి



జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంచంద్రయ్యతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోజులకు ఆలా అధికంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బ్లాక్ లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాలు ఉండే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్ ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లను ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ (శవాల గది) ని విస్తీర్ణం చేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్ ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి వైట్ వాష్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను అదేవిధంగా వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు.

కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంచంద్రయ్య, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు ఉన్నారు.

## తాండూరు టౌన్ లో జరిగే జాబ్ మేళాను

# ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్,ఎమ్మెల్యే

- 52 కంపెనీలలో 11 వేల మందికి ఉపాధి.
- అన్నీ ఏర్పాటు పూర్తి.
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే వెల్లడి.

**తాండూరు మేజర్ న్యూస్(మే 27)**

తాండూరు పట్టణంలో రేపు గురువారం నాడు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న జాబ్ మేళాను ప్రతి నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన వికారాబాద్ లోని కలెక్టరెట్‌లోని సమావేశం మందిరంలో మంగళవారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ జైన్ జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాండూరులో నిర్వహించే జాబ్ మేళాను సక్సెస్ చేయాలి అని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధి కల్పన, మరియు మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో 52 పారిశ్రామిక రంగాలలో 11 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విదంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ద్యేయంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టౌన్ లోని వినాయక పంక్షన్ హల్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల యువతకు సమాచారం చేరావేసేందుకు అధికారుల పాత్ర చాలా ముఖ్యం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, ఐజీఎంఎం, డైరెక్టర్ కృష్ణన్, జెడిఎం సతీష్,తాండూరు సీడీపీఓ శ్రీలత,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, వివిధ మండలాలకు ఎంపీడీఓ లు,ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.




హాజరైన అధికారులు.

## రాష్ట్ర క్రీడా సంస్థల్లో

# విద్యార్థుల ఎంపికలు

- జూన్ 1 నుంచి 13 వరకు జిల్లాల వారీగా ఎంపిక ప్రక్రియ
- 10-18 ఏళ్ల విద్యార్థులకు అవకాశం - ఆధార్, బోనాఫైడ్ తప్పనిసరి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,27):**

2025–26 సంవత్సరానికి రాష్ట్ర క్రీడా సంస్థల్లో విద్యార్థుల ఎంపికలు జూన్ 1 నుంచి 13 వరకు జరుగనున్నాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జీవీ గోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. 10 నుంచి 18 ఏళ్ల వయస్సులోని విద్యార్థులు తమ జిల్లా ఎంపిక కేంద్రాల్లో హాజరుకావాలి. దరఖాస్తులు సంబంధిత జిల్లా క్రీడాశాఖ కార్యాలయాల్లో సమర్పించవచ్చు.

**ఎంపికల తేదీలు, కేంద్రాలు:**

జూన్ 1 – సిద్దిపేట వాలీబాల్ అకాడమీ
జూన్ 10, 11 – ఓయు క్యాంపస్ సైక్లింగ్ వెలోడ్రోమ్, హనుమకొండ డీఎస్ఎ, సారూనగర్ వాలీబాల్ అకాడమీ
జూన్ 11 – రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ
జూన్ 12 – వనపర్తి డీఎస్ఎ (హాకీ అకాడమీ), ఖమ్మం డీఎస్ఎ (అథ్లెటిక్స్ అకాడమీ)
జూన్ 12, 13 – మహబూబ్‌నగర్ డీఎస్ఎ (వాలీబాల్ అకాడమీ)

**అవసరమైన పత్రాలు:**

1. బోనాఫైడ్ సర్టిఫికేట్
2. రెసిడెన్షియల్ సర్టిఫికేట్
3. 10వ తరగతి పాస్ సర్టిఫికేట్ లేదా %ుజ
4. ఆధార్ కార్డు

మరిన్ని వివరాలకు 7660919518 నంబరుకు సంప్రదించవచ్చు.

ఎంపికల ద్వారా క్రీడా రంగంలో యువతకు మంచి అవకాశాలు లభిస్తాయని యువజన క్రీడల అధికారి జీవీ గోపాల్ రావు తెలిపారు.

# జర్నలిస్టులకు జూన్ 9,10 తేదీలలో శిక్షణ తరగతులు

- మీడియా అకాడమీ నిర్వహణలో నాంపల్లి భవనంలో రెండు రోజుల శిక్షణ
- మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంఘం





మీడియా అకాడమీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (మే,27):**

మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ ప్రతినిధులు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్రాంరెడ్డి సమావేశమయ్యారు. సంఘం విజ్ఞప్తికి స్పందనగా జూన్ 9, 10 తేదీలలో నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి 50 మంది జర్నలిస్టులు పాల్గొననున్నారని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ తరగతుల్లో ప్రొఫెసర్లు, సీనియర్ జర్నలిస్టులు వ్యాఖ్యానాలు ఇస్తారని వివరించారు.

శిక్షణావేళల్లో నాస్తా, భోజన సౌకర్యాలను అకాడమీ ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి అకాడమీ ఆధ్వర్యంలో ధ్రువపత్రాలు అందజేస్తామని తెలిపారు.


ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి యూనియన్ అధ్యక్షుడు ఎం.ఏ. కరీం, ఉప్పల్ నియోజకవర్గ యూనియన్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు తిరుపతి రెడ్డి, నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ సబ్‌స్టేషన్ నిర్మాణంతో
# రైతులకు కరెంట్ కష్టాలు వైదొలుగుతాయి

- గత కొన్నేండ్ల కిందట కలకొండకు 33/11 కెవి సబ్‌స్టేషన్ మంజూరైనా.. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా నిర్మాణానికి నోచుకోలేదు
- కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో సమీప గ్రామాల రైతులు, ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు : కలకొండ మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 27):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కాంగ్రెస్‌కు చెందిన అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి హాయంలో మాడ్గుల మండలంలోని కలకొండతో పాటు, అందుగుల, బ్రాహ్మణపల్లి గ్రామాలకు 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరయ్యాయని కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి తెలిపారు. అప్పట్లో రెవెన్యూ, విద్యుత్‌శాఖల అధికారులు ఆయా గ్రామాలతో పాటు కలకొండలో సబ్‌స్టేషన్ నిర్మాణాలకు అవసరమైన స్థలాలు గుర్తించినప్పటికి 9యేండ్ల బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో కేవలం అందుగుల విద్యుత్ సబ్‌స్టేషన్ ఒక్కటే పూర్తికాగా కలకొండ, బ్రాహ్మణపల్లి సబ్‌స్టేషన్ల నిర్మాణం పట్టించుకునే వారు లేక మరుగునపడ్డాయని ఆయన ఆరోపించారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర గత రెండున్నరేండ్ల కిందట అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, అప్పటి జిల్లా ఇంచార్జ్ మంత్రి కలకొండ, బ్రాహ్మణపల్లి గ్రామాల సమీపంలో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ఆదరబాదరగా భూమిపూజ చేసినప్పటికి ఆ ప్రభుత్వ హాయంలో ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, కాని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన యేడాదిన్నర కాలంలోనే పెండింగ్‌లో ఉన్న రెండు ఉపకేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల ఈ ప్రాంత రైతులు, ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు.

కలకొండలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజల కరెంట్ కష్టాలు వైదొలుగుతాయని ఆయన పేర్కొన్నారు. తమ గ్రామంలో మంజూరై యేండ్ల కాలంగా


విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ విషయమై హర్షం వ్యక్తం చేస్తున్న కలకొండ మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి

అపరిష్కృతంగా వున్న సబ్‌స్టేషన్ నిర్మాణానికి కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రత్యేక చొరవ చూపిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలకు ఉమ్మడి కలకొండ గ్రామపంచాయతి రైతులు, ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు.

# షాపురం టింకురెడ్డి సమయస్ఫూర్తితో ఎర్రకుంటకు పూర్వ వైభవం

– నీటి మళ్లింపుకు చర్యలు తీసుకున్న షాపురం టింకురెడ్డి

**గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27):**
వర్షాకాలంలో వర్షపునీటితో ఎర్రకుంటకు పూర్వవైభవం రావడం ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 16 వ వార్డు మాజీ కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్‌రెడ్డి తనయుడు షాపురం టింకురెడ్డి అన్నారు. వర్షపు నీటిని వృధా పోనివ్వకుండా ఎర్రకుంటలోకి నీటిని మళ్లించేలా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా షాపురం పుష్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో ఎర్రకుంటకు నీటిని మళ్లించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకున్నట్లు వివరించారు. అందులో భాగంగా అధికారులు, స్థానికులతో చర్చించి చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు అన్ని విభాగాల అధికారులు, ప్రజలు సహకరించారన్నారు. ఈ మేరకు ఎర్రకుంటలోకి నీరు మళ్లించి నీటి వృధాను అరికట్టడం జరిగిందన్నారు. దీంతో ఎర్రకుంటకు పూర్వ వైభవం రానుందని, వర్షపునీటితో జలక ళ సంతరించుకోనుందని వివరించారు. ఎర్రకుంటలో వర్షపునీటిని మళ్లించడం ద్వారా భూగర్భ జలాలకు ఎంతో మేలు


నీటిని మళ్లించే పనులు చేయిస్తున్న షాపురం టింకురెడ్డి

చేస్తుందని టింకురెడ్డి వివరించారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం: మున్సిపల్ కమిషనర్



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):**
జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డులో గత కొంతకాలంగా ఇండ్ల మధ్య మరుగు నీరు నిలిచి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, నేటితో అక్కడి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు శివ రామాంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న డ్రైనేజీ మురుగు ఇండ్ల మధ్యలో ఆగి స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో జల్ పల్లి బిఆర్ఎస్ నాయకుల మాజీ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్ ఫిర్యాదు మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి స్పందించి, మున్సిపల్ అధికారులకు వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు జల్ పల్లి మున్సిపల్ అధికారులు మంగళవారం 16వ వార్డు శ్రీ శివ రామాంజనేయ స్వామి ఆలయ సమీపంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు అవుట్ లైన్ పనులు ప్రారంభించి, శాశ్వత పరిష్కారం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అలాంటి సమస్యల పనులను విడతలవారీగా పరిష్కరించుకుంటూ వస్తున్నామని, మున్సిపల్ ప్రజలు, నాయకులు అధికారులకు సహకరించాలని తెలిపారు. పనులు చేపట్టేందుకు నిధులు కొరత ఉండడంతో సమస్యల పరిష్కారానికి కొంత ఆలస్యం జరుగుతుందన్నారు. అయినప్పటికీ మున్సిపాలిటీలోని ప్రతి సమస్యను సాధ్యమైనంతవరకు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివకుమార్, స్థానిక ప్రజలు, మున్సిపల్ అధికారులు రతన్, మున్సిపల్ సిబ్బంది కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలు చూపించాలని
# ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 27):పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు చూపించడం లేదని లబ్దిదారులు ఆందోళన చేపట్టారు. మంగళవారం సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ కార్యాయలం ముందు ధర్నా నిర్వహించి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ...2007 సంవత్సరంలో 788 సర్వేనంబర్‌లో 283 మందికి, 2023 సంవత్సరంలో 107 సర్వేనంబర్‌లో 330 మందికి పట్టాలు ఇచ్చిన వారికి ఇప్పటి వరకు స్థలాలు చూపించడం లేదని అన్నారు. మూడు నెలల క్రితం ఆర్డీవో ఆదేశాలతో సర్వే చేసిన ఇంతవరకు ఇంటి స్థలాలు చూపించడం లేదన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ఖాళీ స్థలం ఉండి ఇళ్లు కట్టుకునే వారికి 5 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఈ పథకం ద్వారా పేదవారు లబ్ధిపొందే లబ్దిదారులకు అవకాశం చేజారే విధంగా ఉందన్నారు. దీంతో ఆర్డీవో స్పందించి వారం రోజుల్లో స్థలాలను చదును కోసం ప్రణాళిక సిద్ధం చేసి బడ్జెట్ కోసం జిల్లా కలెక్టర్‌కు పంపి, త్వరలో సమస్యను పరిష్కారం అయ్యేటట్లుగా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ, అంజమ్మ, రామలక్ష్మీ, శంకరమ్మ, కవిత, లక్ష్మీ, బాలమణి, అండాలు, మహేందర్, రజియాబేగం, జంగమ్మ,సువర్ణ, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జనసేవాదళ్ శిక్షణలో ఆరోగ్యంపై అవగాహన



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 27) :**
చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్రస్థాయి జనసేవాదళ్ శిక్షణ శిబిరం మంగళవారం రెండవ రోజు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈక్యాంపులో ఆలూర్ పీహెచ్‌సీ డాక్టర్ వేద హాజరై యువతి,యువకులకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. శిక్షణ శిబిరంలో పాల్గొనే యువతీ,యువకులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, మంచి ఆహారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, మొయినాబాద్, షాబాద్‌మండల కార్యదర్శులు శ్రీనివాస్, నక్క జంగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, కృష్ణ తదితరులు ఉన్నారు.

# గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

–గోరక్షదళ్ రాష్ట్ర సభ్యులు రాఘవ జి గోమాత



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 27) :**
గోవును జాతీయ జంతువుగా గుర్తించాలని గోరక్షదళ్ తెలంగాణ రాష్ట్ర సభ్యులు గొంగుపల్లి రాఘవ జి గోమాత అన్నారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ.... హైందవ పూజనీయ, సకల దేవతల స్వరూపంగా కొలిచే గోవుల వంశాన్ని, గోమాతను సంరక్షించేలా చట్టం తీసుకురావాలన్నారు. గోవును పవిత్రంగా బావించి పూజిస్తున్న కోటానుకోట్ల మంది భారతీయులు కుహున రాజకీయ పార్టీ తీరును ఎండగట్టాలన్నారు.గోవును పవిత్రంగా భావించి పూజలు చేయడం భారతీయుల సనాతన ఆచారమని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు తమ స్వలాభాల కోసం కోట్లాది మంది హిందువుల మనోభావాల కన్నా గోభక్షకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. బక్రిద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. గోవధ నిషేదించాలని అర్టికల్ 48ని ఖచ్చితంగా అమలు చేయాలని, గోఆధారిత వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చదువుల పల్లకిలో ఆశల పయనం

## ▸ నిరక్షరాస్యత తొలగించేందుకు కేంద్ర-రాష్ట్రాల కృషి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 27):** దేశవ్యాప్తంగా చదువు తెలియని వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ (నిల్ప్), ఉల్లాస్ (జీవితాంతం నేర్చుకునే శక్తి), టాస్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) వంటి కార్యక్రమాలపై మేడ్చల్ జిల్లాలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యాధికారులు, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రతినిధులు, గ్రామ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**ఏడాదికి కోటి మందికి విద్యా వెలుగు**

2022 నుంచి 2027 వరకు ప్రతి ఏడాది కోటి మందిని అక్షరాసులుగా మార్చే లక్ష్యంతో కేంద్రం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. దీన్ని దేశవ్యాప్తంగా ఎన్‌సీఈఆర్టీ, రాష్ట్రాలలో స్టేట్ లిటరసీ మిషన్ అథారిటీ, ఎస్‌సీఈఆర్టీ, ఎస్-సీఎల్ఎల్‌లు నిర్వహిస్తున్నాయి. ఖర్చుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు అందజేస్తున్నాయి.

**జిల్లాలో 47,867 మందికి అవకాశం**

మేడ్చల్ జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 47,867 మంది నిరక్షరాస్యులు గుర్తించారు. వీరిలో 15%-%45 ఏళ్ల వయస్సు ఉన్నవారిని 'ఉల్లాస్' అనే మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తారు. తర్వాత స్వచ్ఛంద సేవకులు వారికి ఉచితంగా చదువు చెబుతారు. చదువు పూర్తయ్యాక నేషనల్ ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులైనవారికి ధృవపత్రాలు ఇస్తారు.

**చదువు మానేసిన వారికి టాస్ సహాయం**

పదో తరగతి చదవలేకపోయినవారికి లేదా చదువు మధ్యలో ఆపినవారికి టాస్ (తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ) ద్వారా మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తున్నారు. అంగవైకల్యంతో బాధపడే బాలబాలికల కోసం భవిత కేంద్రాల్లో ఉచిత విద్య, ఆహారం, అవసరమైన సదుపాయాలు అందిస్తారు.

**బలహీన వర్గాలకు ప్రత్యేక దృష్టి**

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంచార జాతుల మహిళల్లో అక్షరాస్యత పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలం చేపడుతున్నారు. గ్రామాల్లోని సామాజిక చైతన్య కేంద్రాల్లో ప్రజల్ని చైతన్యం చేయడానికి ప్రత్యేక శిక్షణలు, సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ అవగాహన సదస్సులో డిఆర్డీఏ అధికారి సాంబశివరావు, జిల్లా విద్యాధికారి విజయకుమారి, వయోజన విద్య డీడీ నాగలక్ష్మి, గ్రామీణ శిక్షణ సంస్థ డైరెక్టర్లు కృష్ణ, సురేందర్ బాబు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ బాబు, ప్రాజెక్ట్ అధికారి అనిత, జిల్లా ప్రజాసంబంధాల అధికారి స్వర్ణలత పాల్గొన్నారు. విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని, ప్రతి ఒక్కరూ చదువు వల్ల వచ్చే లాభాలను గ్రహించాలని వారు సూచించారు.



# రేపే తాండూరు టౌన్‌లో పెద్ద ఎత్తున జాబ్ మేళాకు శ్రీకారం

- ఎమ్మెల్యే "బుయ్యని "ఆధ్వర్యంలో భారీ జాబ్ మేళా
- మేళాలో 50 కంపెనీలు పాల్గొననున్నాయి.
- సెగ్మెంట్‌లో ధూమ్-ధామ్ గా ప్రచారం.
- జోరుగా ఏర్పాట్లు
- ప్రత్యేక శ్రద్ధతో శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మేజర్ న్యూస్(మే 27)**

తాండూరు పట్టణంలో ఈ నెల 29వ తేదీన గురువారం నాడు పెద్ద ఎత్తున జాబ్ మేళాను నిర్వహించనున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ జాబ్ మేళాకు రెండవసరి శ్రీకారం చుట్టారు. గతంలో ఏర్పాటు చేసినప్పుడు మంచి స్పందన రావడంతో రెండవ సరి భారీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. పట్టణలోని పాత కుంటలో గల వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో దాదాపుగా యాభైకి పైగా వివిధ కంపెనీలు పాల్గొననున్నట్లు నిర్వాకులు వెల్లడిస్తున్నారు. ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ జాబ్ మేళాను నిర్వహించనున్నారు దాదాపుగా పది వేల మందికి ఉద్యోగాలు కలిపించే విదంగా అన్నిఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జాబ్ మేళాలో పదోవ తరగతి నుండి ఇంటర్,డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్ చదివిన వారు అర్హులు అని వారు పేర్కొన్నారు. తాండూరు టౌన్ తోపాటు నియోజకవర్గంలోని తాండూరు, పెద్దేముల్,యాలల, బషీరాబాద్, కట్ పల్లీ మండలాలకు చెందిన నిరుద్యోగులు ఈ మేళలో పాల్గొనడానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే బుయ్యని టీమ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోషల్ మీడియా లో బాగా ప్రచారం చేస్తున్నారు. 29వ తేదీన నిర్వహించే జాబ్ మేళా ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. జాబ్ మేళాకు వచ్చే వారికి అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే తన ధ్యేయం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.



# డాక్టర్ సంపత్ నివాసానికి వచ్చిన ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

## తేనేటి విందులో పాల్గొన్న పట్నం

**తాండూరు మేజర్ న్యూస్ (మే 27)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మంగళవారం నాడు తాండూరు లో జరిగిన వివిధ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. ముందుగానే ఉదయం పూట తాండూరు టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మరియు ప్రముఖ డాక్టర్ ఐన సంపత్ కుమార్ నివాసానికి వచ్చారు. పలువురు నేతలు, తదితరులతో కలిసి వచ్చి డాక్టర్ సంపత్ కుమార్ ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. అక్కడ తాండూరు ప్రాంతం అభివృద్ధి, రాజకీయాల గురించి చర్చ వచ్చినట్లు తెలిసింది. తర్వాత ప్రభుత్వచీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తాండూరు టౌన్ తో పాటు తాండూరు, బషీరాబాద్, యాలాల, మండలాల్లోని కొన్ని గ్రామాలకు వెళ్లి వారి వారిని పరామర్శించారు. పట్నం మహేందర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, పురుషోత్తం రావు, సిద్రాల శ్రీనివాస్, రఘు, భగవాన్. సిద్దు, తదితరులు ఉన్నారు


తేనేటి విందులో చీఫ్ విఫ్

# నిరుద్యోగులకు యువతి, యువతకు సువర్ణ అవకాశం

- బషీరాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్
- 29న మెగా జాబ్ మేళా



బషీరాబాద్ మేజర్ న్యూస్ మే 27): బషీరాబాద్ మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కోరుతూ. తాండూరు శాసనసభ్యులు బొయ్యని మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు దాదాపుగా 50 పైగా కంపెనీలు వస్తున్నాయి. 10,000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం నిర్వహిస్తున్న జాబ్ మే లను బషీరాబాద్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందాలన్నారు. బషీరాబాద్ మండల లో దాదాపు 40 గ్రామాలు నుండి పెద్ద సంఖ్యలో యువత పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మే లకు అర్హత పదో తరగతి నుండి డిగ్రీ చదివిన నిరుద్యోగులు హాజరు కావచ్చు వయస్సు పరిమితి లేదు. ఇంటర్వ్యూ జరుగు స్థలం ఈ వినాయక కన్వెన్షన్ తాండూర్.

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

## తిమ్మాయిపల్లిలో గ్రామంలో ఘటన



యాలాల మేజర్ న్యూస్:(మే 27) మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అన్నారం హన్మంతు(38) మంగళవారం ఉదయం గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లాడు. పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా కిందపడిపోయాడు. గమనించిన కూలీలు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించిన అప్పటికే హన్మంతు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లినట్టు ఏపీవో జనార్ధన్ తెలిపారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ గిరి



**యాలాల మేజర్ న్యూస్:(మే 27)**

బక్రీద్ పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాలాల ఎస్ఐ హెచ్చరించారు, లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో చెక్ పోస్టులో వాహనాలు తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా కట్టడి చేసేందుకు ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. ఎవరైనా అనుమతి లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, అక్రమ రవాణా పేరుతో గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# అనుమతులు లేని, అక్రమ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

▸ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన షర్ఫుద్దీన్ హామేద్



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):**
జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నడుస్తున్న అనుమతులు లేని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో నడుస్తున్న అనుమతులు లేని అక్రమ పరిశ్రమలు, కాలుష్యం కలిగించే పరిశ్రమలపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ పరిశ్రమలతో స్థానిక ప్రజలు ఆరోగ్యానికి, జీవన నాణ్యతకు, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయన్నారు. మున్సిపాలిటీలో కొన్ని ప్రాంతాలలో సంబంధిత అధికారుల నుండి అనుమతులు లేని పరిశ్రమలు చట్టవిరుద్ధంగా నడుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిశ్రమల ద్వారా వాయు, జల, శబ్ద, కాలుష్యాన్ని వెదజల్లుతూ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. అక్రమ కాలుష్య రహిత పరిశ్రమల వల్ల స్థానిక ప్రజలు శ్వాసకోశ సమస్యలు, నీటి కాలుష్యం, ఇతర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, తక్షణమే అనుమతులు లేని అక్రమ పరిశ్రమలను గుర్తించి వాటిని వెంటనే మూసి వేయించాలని, లేదా చట్టబద్ధంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ప్రజల ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి 30 రోజులలో చర్యలు తీసుకోవాలని కోరారు. అలా కాని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఆరిఫ్ అలీ, మక్దూం పటేల్, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, ఎండి సలీం, షేక్ మహముద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసం బిజెపి బిఆర్ఎస్ డ్రామాలు

- రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రతిపక్షాలు
- రైతులను రెచ్చగొట్టితే వారికి రైతులే బుద్ధి చెప్తారు
- రైతుల శ్రేయస్సును ఓర్వలేకే ధర్నాలు
- మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మ



వరిధాన్యంను పరిశీలిస్తున్న ఏఎమ్‌సి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 27)ప్రతిపక్ష బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలు రాజకీయ లబ్ధి కోసం తమ ఉనికిని కాపాడుకోవడానికే ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహ చెప్పారు. మంగళవారం ఆమనగల్లు మార్కెట్ యార్డులో ఆమె వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ల తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు అకాల వర్షాలు కురిసి దాన్యం తడిస్తే మార్కెట్ పాలకవర్గం, ప్రభుత్వం ఏం చేస్తుందని ఆమె ప్రశ్నించారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్నట్లు ఆమె వివరించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క విచ్చేస్తే ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి ఆ పార్టీలు అభివృద్ధి నిరోధకలుగా మారారని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక అధికార పార్టీపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసిన చైర్మన్ ధర్నాలో పాల్గొనడం విచారకరమని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె వివరించారు. రైతులకు మేలు చేస్తున్న ప్రభుత్వంపై వారు పనిగట్టుకుని అసత్య ప్రచారం చేస్తూ రైతులను రెచ్చగొట్టి వారి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. ధాన్యం విక్రయానికి కొనుగోలు కేంద్రానికి విచ్చేసే రైతులకు సొంత నిధులతో ఆహారం త్రాగునీరు తో పాటు అన్ని వసతులు కల్పించి ఆదుకుంటున్నట్లు వివరించారు. నల్ల చట్టాల పేరుతో బిజెపి, వరివేస్తే ఉరి అని చెప్పిన బిఆర్ఎస్ పార్టీలు ప్రజా ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని ఆమె చెప్పారు. చరిత్రలో ఎప్పుడు రైతులకు ఇవ్వని రీతిలో గిట్టుబాటు ధర, బోనస్ ఇస్తూ ఆమనగల్లు మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రంలో రికార్డు స్థాయిలో 1,36, 351 బస్తాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తే వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీలకు రైతులు తగిన బుద్ధి చెప్పి వారికి ఘోర పరాభవం తప్పదన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధితో ఆమనగల్లు మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిజెపి, బిఆర్ఎస్ నాయకులు రైతుల వద్దకు వెళ్లి వాస్తవాలు తెలుసుకొని సమస్యలపై స్పందించాలని చైర్మన్ హితవు పలికారు. రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి నష్టపోవద్దని పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గీతా నరసింహ చెప్పారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ అంజయ్య గుప్తా, వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, కండె పాండు రంగయ్య, వెంకట్ రెడ్డి,జంగయ్య గౌడ్,అజీమ్, జల్ల రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు మానయ్య, విటాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు, జంతుక అనిల్,గౌస్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అతివేగంతో స్కూటిని ఢీకొట్టిన బైక్ వ్యక్తికి తీవ్రగాయాలు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 27):**
అతివేగంతో స్కూటీని బైక్ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలు అయిన ఘటన కందుకూరు పోలీస్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. సీఐ కె.సీతారం తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ గ్రామానికి చెందిన కడారి శివరాజ్ కందుకూరు మండలంలోని కొత్తూర్ గ్రామంలో తమ బంధువుల ఇంటి వచ్చి తిరిగి వెళ్తుండగా కొతూర్ గేట్ వద్ద శ్రీశైలం రహదారి దాటి గూడూరుకు వెళ్తుండగా కల్వకుర్తి వైపు నుండి పల్సర్‌బైక్ నడుపుతున్న యువకులు అతివేగంగా వచ్చి ఢీకొట్టగా శివరాజ్‌కు తల, కాళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే 108 వాహనంలో నగరంలోని కామినేని ఆసుపత్రికి తరలించామని,ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# కాంగ్రెస్ పథకాలు

## పేద ప్రజలకు సంతృప్తినిస్తున్నాయి

▸▸ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేసిన షేక్ జహంగీర్



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకాలు పేద ప్రజలకు సంతృప్తినిస్తున్నాయని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. ఈ మేరకు సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ముగ్గు పోసుకొని, భూమి పూజ చేసిన ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు వార్డ్ ఆఫీసర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, బాబు, నవాజ్, శాంతమ్మ, వాట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# శని జయంతి సందర్భంగా ఆలయంలో పూజలు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):**
శని జయంతి సందర్భంగా మంగళవారం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సామాజిక సంఘకర్త ఘనాటే రాజు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శంకర్ నేను ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఘనాటే రాజు మాట్లాడుతూ. అమావాస్య శని జయంతి సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అమావాస్యనాడు ఆలయంలో పూజలు చేయడం ద్వారా ఫలితాలు ఇస్తాయని ఆయన తెలిపారు.

## ముత్యాలమ్మ ఆలయ సమీపంలో

# అన్నదాన కార్యక్రమం



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):**
జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం సమీపంలో మంగళవారం అమావాస్య సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ప్రతి అమావాస్యనాడు జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అమావాస్యనాడు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### ప్రైవేట్ రంగంలో నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం


# ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశం

● ఈ నెల 29న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా ● నిరుద్యోగ యువతీ,యువకులకు సద్వినియోగం చేసుకోవాలి ● మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ విరేశం




నిరుద్యోగులకు సువర్ణ అవకాశం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**యాలాల మేజర్ న్యూస్:(మే 27)** తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 29న తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి యాలాల మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ విరేశం ముదిరాజ్ అన్నారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... యాలాల మండలంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) సహకారంతో దాదాపు 52 కంపెనీ నుంచి మెగాజాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.29న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కంపెనీలలో 11వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు సమన్వయంతో జాబ్ మేళాను జయప్రదం చేసేవిధంగా పనిచేయాలన్నారు.తాండూరు నియోజకవర్గం నుండి ప్రతి కుటుంబ నుంచి నిరుద్యోగులను తరలించేలా కాంగ్రెస్ కార్యకర్తలు చూడాలన్నారు.



మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అగ్గనూర్ విరేశం

### నిరుపేద కుటుంబాల అభివృద్ధికి

# కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కూలిన ఇల్లును పరిశీలిస్తున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 27)**
నిరుపేద కుటుంబాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో అకాల వర్షంతో పడగల్ల వెంకటమ్మ ఇల్లు కూలింది. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, స్థానిక నాయకులు జిల్లెల్ల పెంటయ్య, భాస్కర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

### విలీన పంచాయతీల అభివృద్ధిపై

# కమిషనర్‌కు బీఎస్పీ నేతల వినతి

✦ త్వరలోనే వీధి దీపాల మరమ్మత్తులు - నిధుల కోసం చర్యలు చేపట్టాం ✦ దమ్మాయిగూడ కమిషనర్ నాగమణి

**కీసర,మేజర్ న్యూస్ (మే 27):**
కీసర మండలంలోని పలు గ్రామ పంచాయతీలు దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనమైన అనంతరం, ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయిన నేపథ్యంలో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నేతలు మున్సిపాలిటీ కమిషనర్‌ను కలిసి పిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా బీఎస్పీ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ జంగయ్య, అసెంబ్లీ కార్యదర్శి మస్కె హనుమంతరావు మంగళవారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విలీన ప్రాంతాల్లో వీధిదీపాలు పని చేయడం లేదని, మౌలిక సదుపాయాల నిర్వహణ లోపిస్తున్నట్లు వారు వివరించారు.
ఈ మేరకు స్పందించిన కమిషనర్ నాగమణి, సమస్యపై స్పందిస్తూ తక్షణమే పై స్థాయి అధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. అవసరమైన నిధులు త్వరలోనే మంజూరు అయ్యే అవకాశముండటంతో, వీధిదీపాల మరమ్మత్తులు త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.



కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

విత్తనాల నాణ్యత, భూసార పరీక్షలపై అవగాహన



**కీసర,మేజర్ న్యూస్, (మే, 27):**
కీసర మండలంలోని గోధుమ కుంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. జి. శ్రీదేవి, డా. సందీప్ కుమార్, ఎన్. విక్రమ్, నిహారిక (పీహెచ్.డి విద్యార్థులు) పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారిణి మాధవీలత, ఏఈఓ రాజ్ కుమార్ సమన్వయకర్తలుగా ఉన్నారు.
ఈ సందర్భంగా డా. శ్రీదేవి మాట్లాడుతూ,... రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకోవాలని, పంటల సస్యరక్షణలో జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలు కీలకమని తెలిపారు.
డా. సందీప్ మాట్లాడుతూ,.. వ్యవసాయంలో నీటి ప్రాముఖ్యతను వివరించారు. వంకల మధ్య దుక్కి దున్నడం వల్ల నేలలో తేమ నిల్వకాగలదని చెప్పారు.
విక్రమ్ మాట్లాడుతూ,... మురియా అధిక మోతాదులో వాడకంతో పంటలపై వ్యాధులు వస్తాయని, హానికర పురుగుల పుట్టుక పెరుగుతుందని, నేల ఆమ్లత్వం పెరిగే ప్రమాదం ఉంటుందని తెలిపారు. యూరియా వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, రసీదులను పంటకాలం వరకు భద్రపరచుకోవడం వల్ల లాభం ఉంటుందని తెలిపారు.
నిహారిక మాట్లాడుతూ,.. భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. మట్టిని సేకరించే విధానంతో పాటు వరి పంటలో వచ్చే సూక్ష్మ పోషకాల లోపాలు, వాటి పరిష్కారాలను తెలియజేశారు.
ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన పెంచిందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# తీర్థ యాత్రలకు రెండు ప్రత్యేక రైళ్లు

● ఐఆర్సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి.ఎస్.జీ.పి. కిషోర్ ● జూన్ 14 నుంచి గంగా రామాయణ యాత్ర, జూలై 5 నుంచి ఐదు జ్యోతిర్లింగ దర్శనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 27):**
భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్సీటీసీ) తీపి కబురు అందించింది. తెలుగు రాష్ట్రాల యాత్రికుల కోసం ప్రత్యేక రైళ్లను జూన్ 14 నుంచి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా అందుబాటులోకి తెచ్చింది. ఈ విషయాన్ని ఐఆర్సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి.ఎస్.జీ.పి. కిషోర్ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.
జూన్ 14న ప్రారంభమయ్యే గంగా రామాయణ పుణ్యక్షేత్ర యాత్ర లో కాశీ, అయోధ్య, నైమిశారణ్య, ప్రయాగరాజ్, శృంగవర్పూర్‌లను దర్శించవచ్చు. ఈ యాత్ర 9 రోజులపాటు కొనసాగి జూన్ 22న ముగుస్తుంది. స్లీపర్ టికెట్ ధర రూ.16,200, 3వ తరగతి ఏసీ రూ.26,500, 2వ తరగతి ఏసీ రూ.35,000గా నిర్ణయించారు. ఈ రైలు సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, విజయనగరం, భువనేశ్వర్ తదితర స్టేషన్ల మీదుగా సాగుతుంది.




జూలై 5న ప్రారంభమయ్యే ఐదు జ్యోతిర్లింగాల యాత్ర లో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీంశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మౌవ్, నాగ్పూర్ ప్రాంతాలను కలుపుకున్నట్లు తెలిపారు. ఈ యాత్ర జూలై 13 వరకు కొనసాగుతుంది. స్లీపర్ టికెట్ ధర రూ.14,700, 3వ తరగతి ఏసీ రూ.22,900, 2వ తరగతి ఏసీ రూ.29,900గా ఉంది. రైలు సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, నాందేడ్, ముద్ఖడ్, పూర్ణ స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తుంది. ప్రతి రైల్లో 718 మందికి టికెట్లు లభ్యమవుతాయని, ప్రతి 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు, ప్రతి కోచ్‌కు ఓ భద్రతా సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. రైలులో సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తారు. భోజనం, హోటల్ వసతి, దేవాలయాల సందర్శన, బస్సు, బీమా తదితర సదుపాయాలు అన్ని ఐఆర్సీటీసీ ఆధ్వర్యంలోనే ఉచితంగా కల్పించబడతాయని వివరించారు. **టికెట్ బుకింగ్‌కు** 97013 60701, 92810 30712, 92814 95845, 92810 30749, 92810 30750 నంబర్లకు ఫోన్ చేయవచ్చని లేదా www.irctctourism.com వెబ్‌సైట్ ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.

# పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో స్పష్టత ఏది.. ?

- సర్పంచుల నాయకులు కె.రాజిరెడ్డి.
- పరిగికీ ఎన్ని వచ్చాయో ప్రకటన చేయండి
- సీఎంకు వినతి పత్రం ఇద్దమంటే పోలీసులు అడ్డుకుంటున్నారు

**దోమ, మేజర్ న్యూస్ (మే 27):** దోమ గ్రామపంచాయతీ లకు 153 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు చెల్లించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఏ గ్రామపంచాయతీ చెల్లించారు ఏ పనికి చెల్లించారో ఇప్పటికి స్పష్టత లేదని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి ఆరోపించారు. మంగళవారం రాష్ట్ర సర్పంచుల ఐకాస ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి వినతి పత్రం ఇద్దామని జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయిస్తే రాత్రి కీ రాత్రే జిల్లాల్లో ముఖ్య నాయకులను పోలీసులు ప్రివెంట్ అరెస్టులు చేస్తున్నారు. ఇదేం పద్దతి అని రాజిరెడ్డి ఆవేదన వ్యక్త పరిచారు రాష్ట్ర వ్యాప్తంగా 12600 పై చిలుకు గ్రామపంచాయతీ లకు దాదాపు వెయ్యి కోట్ల నుండి పన్నెండు వందల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని శాసన సభ సాక్షిగా ప్రభుత్వ పెద్దలే వెల్లడించారు మొన్న విడుదల చేసిన 153 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు ఏ గ్రామపంచాయతీ కీ వచ్చాయో వారం రోజులు గడుస్తున్న కనీసం దివిజినల్ స్టాయి అధికారులకు కూడా సమాచారం లెదు అప్పుల పాలు అయిన సర్పంచ్లు పెండింగ్ బిల్లులు వచ్చాయా అని మండల కార్యాలయాలకు కాల్స్ చేస్తే మనకు ఇప్పటి వరకు ఎలాంటి బిల్లులు రాలేదు అని సమాధానం వస్తుంది దాదాపు పది వేల పనులకు సంబందించిన బిల్లులు చెల్లించాం అనిప్రభుత్వం నుండి ప్రకటన వెలువడిన నేటికీ కూడా పరిగి నియోజకవర్గం కానీ వికారాబాద్ జిల్లాకి గాని ఒక్క రూపాయి పెండింగ్ బిల్లులు రాలేదు ఒక వేల వస్తే జిల్లాకు మండలాలకు ఎన్ని వచ్చాయో



అధికారులు చెప్పాలని రాజిరెడ్డి అధికారులను కోరుతున్నారు. మంగళవారం రోజు ఈ విషయం పై జిల్లాకు ఒకరి చొప్పున మాజీ సర్పంచ్లు వెళ్లి సీఎం కి విన్నవిద్దామంటే పోలీసులేమో సమాచారం తెలుసుకొని అర్ధ రాత్రే తలుపులు కొడుతున్నారు ప్రభుత్వ పెద్దలు ఈ పెండింగ్ బిల్లుల విషయం లో జోక్యం చేసుకోవాలని రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రమా బాయి సేవలు చిరస్మరణీయం



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 27):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి వర్ధంతిని మంగళవారం కొడంగల్ లో నిర్వహించారు. రమా బాయి కమిటీ అధ్యక్షురాలు మల్లమ్మ ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అంబెద్కర్ ప్రజా సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్ బాబు మాట్లాడుతూ దళిత జనోద్ధరణ కోసం భర్త అంబేద్కర్ చేసిన ప్రయాణంలో కుటుంబ సంక్షేమం కూడా పట్టించుకోకుండా ఆయన వెంటే ప్రయాణించిన గొప్ప తల్లి రమాబాయి అని, ఆమె సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, సరస్వతి, పద్మమ్మ, రాములమ్మ, అంజమ్మ, కృష్ణ వేణి, భారతి, శిరీష, సావిత్రి, మణెమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాకు ప్రమాదం జరిగితే దిక్కెవరు?

- మూడు చింతలపల్లి-కీసర ప్రధాన రోడ్డులో గుంత
- గుంతకు అడ్డంగా కుర్చీ పెట్టిన స్థానికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల విన్నపం

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే, 26):** కళ్ల ముందు సమస్య ఉండగా పట్టించుకోని అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నా, స్పందించకపోవడం పట్ల వారు ఆవేదన చెందుతున్నారు.

మూడు చింతలపల్లి మండల కేంద్రం నుండి కీసర వైపు వెళ్లే ప్రధాన రహదారిలో పెద్ద గుంత పడిందని, దానివల్ల తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి వర్షం వస్తే రహదారి మొత్తం గుంతల మయంగా మారిపోతుందని, వాటిలో నీరు నిలిచిపోవడం వలన వాహనదారులకు ఇబ్బందులు పెరుగుతున్నాయని చెప్పారు. నిత్యం ఈ రహదారిలో పదుల సంఖ్యలో వాహనాలు సాగుతున్నప్పటికీ, గుంతల కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పరిస్థితిని గమనించి, గుంత ఉన్న చోట స్థానికులు ఒక కుర్చీని సూచిక బోర్డు లా ఉంచి ప్రయాణికులను హెచ్చరిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడం విచారకరం.



గుంతలమయమైన రోడ్డు దుస్థితి

ఇప్పటికైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని, ప్రజలకు ప్రయోజనం కలిగేలా రహదారిని మెరుగుపరచాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**కాసుల బాలరాజు, మాజీ సర్పంచ్, మూడు చింతలపల్లి గ్రామం:**

"ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తే ఈ రహదారిపై ప్రయాణించాలంటే భయంగా ఉంటుంది. ఇటీవల చాలామంది వాహనదారులు గాయపడ్డారు," అని ఆవేదన వ్యక్తం చేశారు.



# పొంచి ఉన్న ప్రమాదం



మిషన్ భగీరథ గేట్‌వాల్వ్ గుంతపై మూత లేకుండా ప్రమాదకరంగా ఉన్న గుంత

**మంచాల, మేజర్ న్యూస్:** మండలంలోని నోముల గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పక్కనున్న మిషన్ భగీరథ గేట్ వాల్వ్ గుంతపై కప్పు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళ వాహనదారులు ఏమరుపాటుగా ఉంటే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

అంతేకాక గుంతలో చెత్తా చెదారం పేరుకుపోవడంతో తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. అధికారులు గేట్‌వాల్వ్ గుంతపై కప్పు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడి

## –గుండాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 27) :** పంట మార్పిడితో అధిక దిగుబడి సాధించవచ్చని ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డా.చిరంజీవి, డా. వినయ్ అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలంలోని గుండాల గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు పంటల్లో యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఎరువులు, పురుగుల మందులను పరిమిత పరిమాణంలో ఉపయోగించి సాగు ఖర్చులు తగ్గించాలన్నారు. ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గిస్తే మట్టికి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేస్తే బిల్లులు భద్రపర్చుకోవాలని, పంటలకు నష్టం వాటిల్లినప్పుడు బీమా కోసం ఉపయోగపడు తుందన్నారు. నీటి వృధాను తగ్గించేందుకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ విధానాన్ని పాటించాలని, పర్యావరణ రక్షణకు మొక్కలు పెంచాలని అన్నారు. అనంతరం రైతులు పచ్చి ఎరువు, పంటల విత్తనాల లభ్యత, ట్రాన్స్‌ప్లాంటింగ్ యంత్రాలకు సంబంధించిన సబ్సిడీలపై శాస్త్రవేత్తలను అడిగారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్‌చైర్మెన్ నక్క బుచ్చిరెడ్డి, ఏఈవో స్వాతిప్రియా, గ్రామస్తులు, రైతులు తదితరులు ఉన్నారు.




అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

# మహేశ్వరం ఏసీపీగా జానకి రెడ్డి బాధ్యతలు

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):** రాచకొండ కమిషనరేట్ పరిధి మహేశ్వరం ఏసీపీగా ఎస్ జానకి రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఏసీపీగా పనిచేసిన లక్ష్మీకాంత్ రెడ్డి బదిలీ కాగా, హెచ్ఎండిఏ డిఎస్పీగా పనిచేస్తున్న ఎస్ జానకి రెడ్డి మహేశ్వరం ఏసీపీగా నియమితులయ్యారు. పదవి బాధ్యతలు చేపట్టిన ఏసీపీని సిఐలు, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ జానకి రెడ్డి మాట్లాడుతూ. మహేశ్వరం డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ పటిష్టం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

